# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 267 | హైదరాబాద్ | గురువారం 13 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-




# మళ్లీ కులగణన



- బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ మార్చి మొదటివారంలో కేబినెట్ ఆమోదం
- ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రీ సర్వే
- టోల్ ఫ్రీ, ఆన్లైన్, నేరుగా మండల కార్యాలయంలో నమోదు చేసుకునే అవకాశం
- మూడు పద్ధతుల్లో కొనసాగనున్న రీ సర్వే
- గతంలో నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని జనాభా 3.1శాతం
- వారందరికీ ఇది మంచి అవకాశం
- బిసిలకు పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తాం
- అసెంబ్లీలో తీర్మానం పెట్టి ఆమోదిస్తాం
- కులగణన బిల్లు కేంద్రానికి పంపి పార్లమెంట్ ఆమోదానికి కృషి చేస్తాం : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై రేపు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహణ
- హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి

సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వే విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇదివరకు నిర్వహించిన సర్వేలో మిగిలిపోయిన 3.1 శాతం కుటుంబాల కోసం మరోమారు సర్వే చేపట్టాలని నిర్ణయించింది. ఈ నెల 16 నుంచి 28 వరకు ఈ సర్వేను చేపట్టనుంది. సర్వే పూర్తయిన తర్వాత బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందనుంది. దీనికి ముందు క్యాబినెట్ ఆమోదం కూడా తీసుకోనుంది. ఈ బిల్లు ఆమోదం కోసం మార్చి మొదటి వారంలో శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనుంది. అసెంబ్లీలో బిల్లు ఆమోదం తర్వాత బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇదే బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించి, పార్లమెంటులో ప్రవేశపెట్టేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి విజ్ఞప్తి చేయనుంది. కేంద్రంలోని ఇతర రాజకీయ పార్టీలు, రాష్ట్ర అసెంబ్లీలోని పార్టీల మద్దతును కూడగట్టనుంది. బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్న దృఢ నిశ్చయంతో ఉన్నామని, మార్చి మొదటి వారంలో ఇంటింటి సర్వే వివరాలను సంపూర్ణంగా ప్రకటిస్తామని తెలిపింది.

బుధవారం ఉదయం స్థానిక సంస్థల ఎన్నికలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసుకోవడం, పార్లమెంటుకు బిల్లును పంపడం వంటి పలు అంశాలపై చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడినందున ఆయా చోట్ల బీసీలకు ఏవైనా రిజర్వేషన్లు పెరిగాయా? అని అధికారులను అడిగారు. అయితే హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు మునిసిపాలిటీల్లో విలీనం కావడంతో బీసీలకు కేటాయించిన పంచాయతీల సంఖ్య పెరగలేదని వారు బదులిచ్చారు.

## బిసిలకు సిఎం క్షమాపణ చెప్పాలి

- కులగణన తప్పని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం హర్షణీయం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

కాంగ్రెస్ సర్కారు చేసిన కులగణన సర్వే తప్పుల తడక అని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఒప్పుకోవడాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా స్వాగతించారు. అయితే బిసిల జనాభాను తగ్గించి వెనకబడిన వర్గాల ప్రజలను తీవ్ర మానసిక వేదనకు గురిచేసినందుకు సిఎం రాష్ట్రంలోని బిసిలందరికీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసమగ్రంగా చేసిన సర్వేపై బిఆర్ఎస్‌తోపాటు..బిసి సంఘాలు ముక్తకంఠంతో అభ్యంతరం వ్యక్తం చేసినా వినకుండా.. కాంగ్రెస్ అసంపూర్తి లెక్కల ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం ముమ్మాటికీ తప్పేనని అంగీకరించాలన్నారు.



రెండోసారి సర్వేనైనా సమగ్రంగా చేయడంతోపా టు.. బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన త రువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశా రు. కేవలం తూతూమంత్రంగా తీర్మానం చేసి.. బిసి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుందామంటే మాత్రం బిఆర్ఎస్ తోపాటు..బిసి సంఘాలు ఎట్టిపరిస్థితుల్లో అం గీకరించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నిలబెట్టుకునే వరకూ కాంగ్రె స్‌ని రాష్ట్రంలోని బిసిలెవరూ నమ్మే పరిస్థితిలో లేరనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుపెట్టుకుంటే మంచిదని సూచించారు.

## 'అయోధ్య' ప్రధాన అర్చకుడు సత్యేంద్ర దాస్ కన్నుమూత



లక్నో, ఫిబ్రవరి 12: అయోధ్య రామ మందిరం ప్రధాన అర్చకుడు సత్యేంద్ర దాస్ (85) బుధవారం కన్నుమూశారు. లక్నోలోని సంజయ్‌గాంధీ మెడికల్ పీజీ ఆస్పత్రిలో బ్రెయిన్ స్ట్రోక్‌కు చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించిందని, ఈనెల 3 నుంచి న్యూరాలజీ వార్డులోని హై డిపెన్‌డెన్సీ యూనిట్‌లో ఆయనకు చికిత్స అందించామని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. సత్యేంద్ర దాస్ పార్థివదేహాన్ని అయోధ్యలోని ఆయన ఆశ్రమం సత్యధామ్ గోపాల్ మందిర్‌కు తరలించారు. సత్యేంద్ర దాస్ బంధువుల రాకకోసం ఎదురు చూస్తున్నామని, గురువారం మధ్యాహ్నం సరయూ నది తీరంలో అంత్యక్రియలు పూర్తి చేస్తామని తదుపరి ప్రధాన అర్చకుడు ప్రదీప్ దాస్ తెలిపారు. సత్యేంద్ర దాస్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. ఆయన జీవితం రాముడి సేవకే అంకితం చేశారని చెప్పారు.

## సిక్కుల ఊచకోత కేసులో దోషిగా తేలిన కాంగ్రెస్ మాజీ ఎంపీ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ ను రౌస్ అవెన్యూ కోర్టు దోషిగా తేల్చింది. 1984 నవంబర్ 1న సరస్వతి విహార్ ప్రాంతంలో తండ్రీకొడుకుల హత్య కేసులో ఆయన ప్రమేయం ఉన్నట్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా బుధవారంనాడు తీర్పునిచ్చారు. శిక్షపై వాదనలు వినేందుకు కేసును ఫిబ్రవరి 19వ తేదీకి వాయిదా వేశారు. ఢిల్లీ కంటోన్మెంట్‌లో జరిగిన మరో సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో ప్రస్తుతం సజ్జన్ కుమార్ యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు.

తీర్పు సందర్భంగా సజ్జన్ కుమార్‌ను తీహార్ జైలు నుంచి బుధవారంనాడు కోర్టు ముందు హాజరుపరిచారు. 1984 నవంబర్ 1న జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్ దీప్ సింగ్ హత్య కేసులో కోర్టు ఆయనను దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.



## నేడు పార్లమెంట్‌కు కొత్త ఐటి బిల్లు

- కొత్తగా టాక్స్ ఇయర్ చేరిక
- అసెస్‌మెంట్ ఇయర్ తొలగింపు
- మరింత సరళంగా , సంక్షిప్తంగా, స్పష్టంగా ఉండనున్న కొత్త చట్టం
- డిజిటల్ గవర్నెన్స్, ఆధునిక విధానాలకు చోటు
- ఉద్యోగుల స్టాక్ ఆప్షన్స్, పన్ను వ్యవస్థపై స్పష్టత
- స్వతంత్రంగా కొత్త పథకాలు అమలు చేసే అధికారం కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుకు దఖలు



న్యూఢిల్లీ: ప్రభుత్వం నేడు పార్లమెంటులో కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ కొత్త బిల్లు 622 పేజీలలో 536 విభాగాలు, 23 అధ్యాయాలు, 16 షెడ్యూళ్లతో ఉంటుంది. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో వస్తోంది.

## ఏకగ్రీవమైన చోట నోటాకు నో

- పల్లెపోరులో బలవంతపు ఏకగ్రీవాలకు చెక్ పెట్టేందుకు ఇదే సరైన మార్గమని కొన్ని పార్టీల మద్దతు
- నిరాకరించిన కాంగ్రెస్ పార్టీ
- మద్దతు తెలిపిన బిఆర్ఎస్
- తుది నిర్ణయం ప్రభుత్వానిదేనన్న ఇసి



రాష్ట్రంలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవమైన చోట 'నోటా'తో ఎన్నిక నిర్వహించాలనే ప్రతిపా దన ఈసారి అమలులోకి రావడం లేదని తెలు స్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నోటాను ఒ క కల్పిత అభ్యర్థిగా పెట్టాలని రాష్ట్ర ఎన్నికల సం ఘం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వ హించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి, ఎంఐఎం, వామపక్షాలు, టిడిపి, జనసేన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ తరహా విధానం ఇప్పటికే పలు రాష్ట్రాలు పాటిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఈ విధానం అమలు చేయడంపై పార్టీల అభిప్రాయాలను ఎన్నికల సంఘం సేకరించింది. ఈ అంశంపై ప్రధాన పా ర్టీలు నోటాను అభ్యర్థిగా చేర్చాలని మద్దతు తెలు పగా, కొన్ని పార్టీలు వ్యతిరేకించాయి.

## 93లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ

రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకురానున్నట్టు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించినట్టు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద డిజిటలైజేషన్ చేపట్టిన నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి తమ అనుభవాలను మంత్రితో పంచుకుంది. హాజిపల్లి (రంగారెడ్డి జిల్లా), మద్దూర్ (నారాయణ్ పేట), సంగుపేట (సంగారెడ్డి), అడవి శ్రీరాంపూర్ (పెద్దపల్లి) గ్రామాల్లో ఇంటర్నెట్ కనిక్టివిటీ వల్ల స్థానికులకు కలిగిన ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్టు వైజంతీ దేశాయ్, కింబర్లీ జాన్స్ ఆధ్వర్యంలోని ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందం వెల్లడించింది.



## సచివాలయంలో ఊడిపడ్డ పెచ్చులు!

- ఐదో అంతస్తు నుంచి పడ్డ జీఆర్‌సీ ఫ్రేమ్ ముక్కలు
- దెబ్బతిన్న రామగుండం మార్కెట్ ఛైర్మన్ కారు
- అక్కడ ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం
- పిల్లర్ల ఫ్రేమ్స్‌లోనూ చాలా చోట్ల పగుళ్లు
- ఇప్పటికీ మరమ్మతులు చేయని వైనం



రాష్ట్ర సచివాలయంలో త్రుటిలో ప్రమాదం తప్పింది. సచివాలయం దక్షిణ భాగం వైపు (పోర్టికో) ఐదో అంతస్తుపై మోడల్ కోసం అమర్చిన రెయిలింగ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. అవి అక్కడే నిలిపి ఉంచిన రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం తిరుపతి కారుపై పడడంతో కొంతమేర దెబ్బతింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
గురువారం 13 ఫిబ్రవరి 2025

# మళ్లీ కులగణన

ఉమ్మడి రాష్ట్రంలో బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్లు ఎలా ఇవ్వగలిగారని సీఎం ప్రశ్నించగా.. ఉమ్మడి రాష్ట్రంలో చివరి స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే నాటికి రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలు అమల్లో లేవని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం ఉన్నతాధికారులందరినీ బయటకు పంపి.. సీఎం, మంత్రులు, సలహాదారులు మాత్రమే సుమారు రెండున్నర గంటలపాటు చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**మిగిలిపోయిన వారి కోసమే సర్వే..**

ఇంటింటి సర్వేలో మిగిలిపోయిన 3.1 శాతం కుటుంబాల కోసమే మరోసారి సర్వే చేయనున్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ప్రకటించారు. కులగణనలో వివరాలు ఇచ్చేందుకుగాను వారికి మూడు రకాల మార్గాలను సూచిస్తున్నామని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వద్ద గానీ, ఆన్‌లైన్‌లోగానీ, టోల్ ఫ్రీ నంబర్ ద్వారా గానీ వివరాలను నమోదు చేసుకోవచ్చునని అన్నారు. సీఎం సమీక్ష అనంతరం వివరాలను మంత్రి పొన్నంతో కలిసి డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. "రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ఇంటింటి సర్వే 2024 నవంబరు 6న ప్రారంభమై డిసెంబరు 25న ముగిసింది. హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 1,15,71,457 కుటుంబాలకుగాను 1,12,15,134 కుటుంబాల (96.9శ)ను సర్వే చేయడం జరిగింది. ఇంకా 3.1 శాతం (3,56,323) కుటుంబాలను సర్వే చేయలేదు. ఈ 3.1 శాతం కుటుంబాల కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వేను చేపడుతున్నాం" అని భట్టివిక్రమార్క వివరించారు. ఇప్పటికే ఈ సర్వేపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో లెక్కలతో సహా వివరించారని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు, రాష్ట్రంలోని కొన్ని బీసీ సంఘాలు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చాయన్నారు. ప్రభుత్వం ఈ సర్వేను చాలా శాస్త్రీయంగా, సహేతుకంగా చేసిందని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా లెక్కలు తీసి, శాసనసభలో పెట్టామన్నారు. 3.1 శాతం గృహాల సర్వే జరగకపోవడానికి కారణాలను కూడా వివరించామన్నారు. "కొంత మంది తమ వివరాలు ఇవ్వడానికి ఉద్దేశపూర్వకంగా ముందుకు రాలేదు. కొందరు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లారు. ఇలాంటి కారణాల వల్ల 3.1 శాతం కుటుంబాలు మిగిలిపోయాయి. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటివారు సర్వేకు సహకరించలేదు. అయినా.. అలాంటివారి కోసం మరోసారి అవకాశం ఇవ్వొచ్చు కదా! అని శాసనసభలో అడిగారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం.. ఆ మిగిలిన 3.1శ కుటుంబాలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. కేసీఆర్, కేటీఆర్ సహా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. మీరు జనాభా లెక్కల్లోకి వచ్చేటట్లు చూసుకొని జనజీవన స్రవంతిలోకి వస్తే మంచిదని చెబుతున్నాం. తప్పిపోయినవారు తిరిగి నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని భట్టివిక్రమార్క అన్నారు.

**టీపీసీసీ ఆధ్వర్యంలో రేపు కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహణ : హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి**

కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ నేతలకు అవగాహన కోసం శుక్రవారం గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం ఈ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆఫీస్ బేరర్లు, ముఖ్యనాయకులు పాల్గొననున్నారు.

**అందరూ మద్దతు తెలపాలి..**

బీసీల చిరకాల వాంఛ అయిన 42 శాతం రిజర్వేషన్లను కల్పించడమే తమ ముందున్న లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఓబీసీలకు మేలు జరగకూడదని కుట్ర చేసేవారికి కూడా స్పష్టంగా చెబుతున్నామని, రాజకీయాలను పక్కన పెట్టి మద్దతు తెలపాలని కోరారు. మే?ధావులు, రాజకీయ నేతలు, ప్రగతిశీల భావాలు కలిగిన వారందరూ కలిసి రావాలని, సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. 56 శాతం ఉన్న ఓబీసీల కోరిక బలమైనదని, వారికీ న్యాయం చేయడానికి అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో తాము తప్పకుండా విజయం సాధిస్తామన్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా 50 శాతానికి పైగా ఉన్న ప్రజల ఆలోచనల్ని మన్నించాల్సిందేనన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాల్సిందిగా దేశంలోని రాజకీయ నేతలను కలిసి కోరతామని చెప్పారు. మార్చి మొదటి వారంలో కులగణనకు సంబంధించి సంపూర్ణ సమాచారాన్ని ప్రకటిస్తామని తెలిపారు. కొంత మంది నాయకులు రీసర్వే చేయాలని కోరుతున్న విషయాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురాగా.. దేశమంతా కులగణన జరగాలని తాము కోరుకుంటున్నామన్నారు.కానీ, దేశమంతా చేయాల్సి వస్తుందేమోనని భయపడేవాళ్లే రీసర్వే కోరుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సర్వేలో పాల్గొననివారు ఇది తప్పుడు సర్వే అంటున్నారని విమర్శించారు. బీసీలకు న్యాయం చేయాలని కోరుకుంటే... సర్వేలో పాల్గొననివాళ్లు ఇప్పటికైనా పాల్గొనాలని సూచించారు.

**మార్చి మొదటి వారంలో శాసనసభ భేటీ**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను మార్చి మొదటి వారంలో అమలు చేయాలన్న దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ లెక్కలను మొదట క్యాబినెట్‌లో ఆమోదించి, శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదింపజేస్తామన్నారు. దీని కోసం మార్చి మొదటి వారంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. బీసీలు, ఓబీసీలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బలహీనవర్గాల వారి కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. బిల్లును అసెంబ్లీలో ఆమోదించడమే కాకుండా.. కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. పార్లమెంటులో కూడా బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో తమ పార్లమెంటు సభ్యుల సహాయ సహకారాలతో ఒక ప్రతినిధి బృందంగా ప్రధానిని కలుస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇతర పెద్దలను, పార్లమెంటులోని అన్ని రాజకీయ పార్టీల నేతలను కలుస్తామని, వారందరి మద్దతు కూడగడుతామని చెప్పారు. పార్లమెంటులో కూడా ఈ బిల్లును పాస్ చేయించుకుని, పూర్తి చట్టబద్ధత కల్పించేలా ప్రక్రియను మొదలు పెడుతున్నామని వివరించారు.

## సిక్కుల ఊచకోత కేసులో దోషిగా తేలిన కాంగ్రెస్ మాజీ ఎంపీ

**1984లో ఏమి జరిగింది?**

ప్రాసిక్యూషన్ వాదన ప్రకారం, మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యానంతరం ఒక పెద్ద గుంపు మారణాయుధాలతో విరుచుకుపడింది. సిక్కులను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున లూటీలు, గృహదహనాలకు పాల్పడింది. అల్లరిమూక సింగ్, ఆయన కుమారుడిని హత్య చేసి ఇల్లు లూటీ చేసిందని, ఆ తర్వాత ఇంటికి నిప్పుపెట్టిందని ప్రాసిక్యూషన్ పేర్కొంది. సజ్జన్ కుమార్ కేవలం ఈ అల్లర్లలో పాల్గొనడమే కాకుండా ఆ గుంపునకు నాయకత్వం వహించాడని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకు తగిన సాక్ష్యాలు లభించాయని తెలిపింది.

కాగా, సజ్జన్ కుమార్‌ను దోషిగా కోర్టు ప్రకటించడాన్ని ఢిల్లీ సిక్కు గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ (డీఎస్‌జీఎంసీ) ప్రధాన కార్యదర్శి జగ్‌దీప్ సింగ్ కహ్లోన్ స్వాగతించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా సిట్‌ను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మూసేసిన కేసులను తిరిగి ఇన్వెస్టిగేట్ చేయడం వల్ల ఈ ఫలితం వచ్చిందని, జగ్‌దీష్ టైట్లర్ విషయంలోనూ న్యాయం జరుగుతుందని తాము ఆశిస్తున్నామని చెప్పారు. 1984 సిక్కు అల్లర్ల కేసులో సజ్జన్ కుమార్‌ను దోషిగా నిర్ధారిస్తూ 2018లో తీర్పు వెలువడింది. ఆయనకు యావజ్జీవ జైలుశిక్ష పడింది.

## నేడు పార్లమెంట్‌కు కొత్త ఐటి బిల్లు

కొత్త బిల్లులో 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాన్ని తొలగించి, 'టాక్స్ ఇయర్'ను తీసుకొస్తున్నారు. 1961 నాటి పాత చట్టంలో 298 సెక్షన్లు ఉండగా, ఇ ప్పుడు అవి 536కి పెరిగాయి. షెడ్యూల్‌ల సం ఖ్యను ప్రస్తుత 14 నుండి 16కి పెంచారు. కానీ అధ్యాయాల సంఖ్యను 23 వద్ద స్థిరంగా కొనసాగించారు. అయితే 622 పేజీలలో కొత్త బిల్లు మునుపటి కంటే మరిం త సంక్షిప్తంగా, స్పష్టంగా ఉంది. కొత్త చట్టంలో డిజిటల్ గవర్నెన్స్, ఆధునిక విధానాలను స్వీకరించారు. స్టాక్ మార్కెట్, ఉద్యోగుల స్టాక్ ఆప్షన్స్ (ఇఎస్‌ఒపిలు)పై పన్ను వ్యవస్థపై స్పష్టత ఉ ంటుంది. గతంలో ఆదాయపు పన్ను శాఖ ఏదై నా పన్ను పథకం, విధానపరమైన విషయాలు, అనుమతి నియమాలకు పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉండేది. ఇప్పుడు, కేంద్ర ప్రత్యక్ష ప న్నుల బోర్డు (సిబిడిటి)కి కొత్త పథకాలను స్వతంత్రంగా అమలు చేసే అధికారం ఇచ్చారు ఇది కొత్త పన్ను నియమాలను అమలు చేయడానికి పట్టే సమయాన్ని తగ్గిస్తుంది. పన్ను పరిపాలనను మ రింత సమర్థవంతం చేస్తుంది.

## సచివాలయంలో ఊడిపడ్డ పెచ్చులు...!

డిజైన్ కోసం అమర్చిన జీఆర్‌సీ ఫ్రేమ్‌లు ఊడిపడ్డాయి. అయితే పలు అవసరాల నిమిత్తం వివిధ కేబుళ్లు, లైటింగ్ పనులు నిర్వహిస్తుంటారని, అందుకు డ్రిల్లింగ్ కూడా చేస్తున్నారని.. ఆ కారణంగానే జీఆర్‌సీ ఫ్రేమ్ దెబ్బతిని ఊడిపడి ఉంటుందని నిర్మాణ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. అది నిర్మాణ లోపం కాదని, కింద పడిన పెచ్చులు కాంక్రీట్‌వి కాదని సదరు సంస్థ తెలిపింది. నిర్మాణం పూర్తయి రెండేళ్లవుతోందని, ఎలాంటి నాణ్యతా లోపం లేదని, ఘటనపై సమీక్ష చేస్తున్నట్లు సంస్థ ప్రకటించిందని సమాచారం. మరోవైపు సచివాలయం లోపలి భాగంలో నాలుగువైపులా అమర్చిన ఎత్తయిన పిల్లర్లకు అమర్చిన ఫ్రేమ్స్‌లోనూ చాలా పగుళ్లు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి, సీఎస్ చాంబర్ల వైపు ఉన్న పిల్లర్లకు అమర్చిన ఫ్రేమ్స్‌లో కూడా పగుళ్లు ఏర్పడగా.. ఇప్పటికీ మరమ్మతులు చేయకపోవడం గమనార్హం. దాదాపు రూ.1,500 కోట్లతో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సచివాలయం ఏదో ఒక విషయంలో వార్తల్లో నిలుస్తూనే ఉంది. ప్రారంభోత్సవానికి ముందే ప్రధాన ద్వారం బాహుబలి తలుపుల పక్కన సీలింగ్ లైట్‌లో నుంచి నీరు కారింది. ఆ తర్వాత కొద్ది రోజులకు కురిసిన వర్షం కారణంగా మీడియా సెంటర్ వద్ద నీళ్లు లీకయ్యాయి. తాజాగా ఐదో అంతస్తుపై ఏర్పాటు చేసిన జీఆర్‌సీ ఫ్రేమ్ ఊడిపడింది. నిత్యం సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తిరిగే సచివాలయంలో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండడంతో భవనం నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**నాణ్యత పరీక్షలు చేశారా..?**

వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన సచివాలయానికి ఇప్పటివరకు నాణ్యతా పరీక్షలు నిర్వహించలేదని తెలుస్తోంది. నిర్మాణం జరుగుతున్న సమయంలోనే ఎప్పటికప్పుడు నాణ్యత పరీక్షలు చేపట్టాల్సి ఉన్నా అలాంటివేమీ జరగలేదని అధికార వర్గాల సమాచారం. నాణ్యతా పరీక్షలు చేయాలని నిర్మాణ సమయంలోనే అధికారులు సూచించినప్పటికీ పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. మరోవైపు ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే రేవంత్‌రెడ్డి సచివాలయ నిర్మాణంపై అనుమానాలు వ్యక్తం చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సచివాలయ నిర్మాణం, నాణ్యతా ప్రమాణాలపై సమగ్ర వివరాలను సమర్పించాలంటూ విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు. ప్రస్తుతం విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు.

**కారును పరిశీలించిన భట్టి, పొన్నం**

రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి పలు పనుల నిమిత్తం బుధవారం సచివాలయానికి వచ్చారు. సాయంత్రం వారు తిరిగి వెళ్లేందుకు సిద్ధమవగా.. తిరుపతికి చెందిన కారును డ్రైవర్ దక్షిణంవైపు పోర్టికో ముందు నిలిపి ఉంచాడు. కొద్దిసేపటికే పైనుంచి ఒక పెచ్చు ఊడిపడింది. మళ్లీ కొద్దిసేపటికి మరో రెండు పెచ్చులు వరుసగా కారుపై పడ్డాయి. దీంతో పైభాగంలో కొంత మేర దెబ్బతింది. అనంతరం ఎమ్మెల్యే, తిరుపతి డిప్యూటీ సీఎం భట్టిని కలిసేందుకు ప్రజాభవన్‌కు వెళ్లగా.. విషయం తెలుసుకున్న భట్టి, అక్కడే ఉన్న పొన్నం బయటకువచ్చి కారును పరిశీలించారు.

**మా అదృష్టం బాగుంది..**

ఐదో అంతస్తు నుంచి పెచ్చులు ఊడి మా కారుపై పడ్డాయి. ఆ సమయంలో మా అబ్బాయి కూడా కారు దగ్గరే ఉన్నాడు. మొదటి పెచ్చు ఊడిపడగానే పక్కకు వెళ్లారు. లేదంటే పెద్ద ప్రమాదమే జరిగేది. కారు పైభాగమే వంగిపోయిందంటే.. అదే మనుషులపై పడితే పరిస్థితి ఏంటి? ఆ సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నాం. ఈ రోజు మా అదృష్టం బాగుంది.

**- గడ్డం తిరుపతి, రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

## వరంగల్ వచ్చే ధైర్యం లేక రాహుల్ గాంధీ పారిపోయారు:ఎంఎల్‌సి కవిత

వరంగల్ వచ్చే ధైర్యం లేక కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోయారని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత విమర్శించారు. హామీలపై ప్రజలు నిలదీస్తారనే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఆరోపించారు. అదే వరంగల్‌లో రాహుల్ గాంధీ చేసిన రైతు డిక్లరేషన్ అమలే కాలేదని, కాబట్టి వరంగల్ డిక్లరేషన్‌పై రైతులు ప్రశ్నిస్తారని రాహుల్ గాంధీ భయపడ్డారని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న నగరంలో తలపెట్టనున్న మహిళా శంఖారావం సభ పోస్టర్‌ను ఎంఎల్‌సి కవిత బుధవారం నాడు తన నివాసంలో ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ%ౌ% మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మడం లేదని ఎన్నికలప్పుడు ఢిల్లీ నుంచి నాయకులను తీసుకొచ్చారని, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి చిలుక పలుకులు పలికారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖం కాదు%ౌ% సోనియా, ప్రియాంకా, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ హామీల అమలును విస్మరించిందని తెలిపారు.

**ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా మహిళలకు 2500 ఇవ్వడం లేదని, దాంతో రేవంత్ రెడ్డి మహిళలకు రూ 35 వేల చొప్పున బాకీ పడ్డారని ఎంఎల్‌సి తెలిపారు. రూ. 35 వేలను ప్రతీ మహిళా బ్యాంకు ఖాతాలో జమా చేయాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇస్తామని రేవంత్ రెడ్డి మోసం చేశారని ధ్వజమెత్తారు. కెసిఆర్‌పై అక్కసుతో కెసిఆర్ కిట్‌ల పంపిణీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ ఆస్పత్రులపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి బస్సుల సంఖ్యను తగ్గించారని పేర్కొన్నారు. బిడి కార్మికులకు పెన్షన్‌ను 4 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, తక్షణమే దాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి**

రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఎంఎల్‌సి కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్ రేటు 20 శాతం పెరిగిందని, ఆడపిల్ల కాలేజీకి వెళ్తే ఇంటికొచ్చే వరకు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శివారు ప్రాంతాల్లోని ఇళ్లలో దొంగలు చెలరేగుతున్నారని చెప్పారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో ఒక్క మతకల్లోలం జరగలేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకా ఎక్కడో ఒక చోట తరుచూ మతకల్లోలాలు జరుగుతున్నాయని ఎత్తిచూపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీటీవీల్లో 70 శాతం పనిచేయడం లేదని పేర్కొన్నారు. భద్రత కోసం కూడా మహిళలు పోరాటం చేయాల్సిరావడం బాధాకరం అని ఎంఎల్‌సి కవిత పేర్కొన్నారు.

## ఏకగ్రీవమైన చోట నోటాకు నో

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవా న్ని అడ్డుకునేందుకు నోటాను కల్పిత అభ్యర్థిగా చేర్చడమే ఉత్తమం అని పార్టీలు తమ అభిప్రాయాన్ని తెలిపాయి. ఈ అంశం ఇంకా చర్చల ద శలోనే ఉండటంతో ఈ సారి ఎన్నికల్లో ఏకగ్రీవ మైన స్థానాల్లో నోటాతో ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాదనే అభిప్రా యాలు వ్యక్తమయ యాయి. ఈ సమావేశంలో నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతి రేకించింది. ఏకగ్రీవమైన చోట ఎన్నిక నిర్వహిం చడం ఖర్చుతో కూడిన అంశం అని అభిప్రాయ పడింది. ఒకరి కంటే ఎ క్కువ అభ్యర్థులు పోటీ లో ఉంటే నోటాతో ఎన్నిక నిర్వహించాలని సూ చించింది. ఈ అంశంపై బిఆర్‌ఎస్ స్పందిస్తూ ఏకగ్రీవ ఎన్నిక కోసం బెదిరింపులు, బలప్రదర్శ న చేసే అవకాశం ఉందని, నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని సమర్థించింది. ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి నిర్ణయానికి అధికారం లేదని పంచాయతీ ఎన్నికల నిర్ణయం ప్రభుత్వమే తీసు కోవాలని ఎస్ఇసి పేర్కొంది.

## 93లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ

మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టివిటీ విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు శ్రీధర్ బాబు వారికి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 32 వేల కిమీ పొడవున ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. సమావేశంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ఇషిరా మెహతా, అరుణ్ శర్మ, స్యూ సంజ్ ఎంగ్ పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు



**మునుగోడు,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):**

టీ.పీసీసీ మాజీ అధికార ప్రతినిధి శ్రీ.నారబోయిన రవి ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలను కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటీ నారాయణ,మాజీ ఎంపీటీసీలు,పందుల భాస్కర్,జిట్టగోని యాదయ్య,వనం యాదయ్య,సింగారం మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్, జమస్తాన్ పల్లి మాజీ సర్పంచ్ పంతంగి స్వామి,యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్,సింగారం గ్రామశాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి,పగిడిమర్రి నరసింహ చారి,బండారు మల్లేశం,జెట్టి గణేష్,బొందు రవి,ముక్తార్ పాషా,%ూ=% వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న,బీసం కృష్ణ,దోటీ

# వనపర్తికి ఐటీ టవర్ మంజూరు

**-ప్రభుత్వం 22 కోట్లు విడుదల చేసిందన్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి.**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన చిన్నారెడ్డి.**



**వనపర్తి,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లాకు రూ.22 కోట్ల వ్యయంతో ఐటీ టవర్ మంజూరయిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. జిన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయం మీడియా సెంటర్ లో చిన్నారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వనపర్తికి ఐటీ టవర్ మంజూరు అయిందని వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం జీవో జారీ అయినట్లు ఆయన పేర్కొన్నారు.నాగవరం దగ్గర రెండు ఎకరాల స్థలంలో 25 వేల చదరపు అడుగులలో చేపట్టే ఐటి భవన నిర్మాణంలో 250 మంది ఐటి ప్రొఫెషనల్ పనిచేసే అవకాశం ఉందని వివరించారు.ఏడాది కాలంలో ఐటీ టవర్ నిర్మా ణాన్ని పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.వనపర్తి పట్టణంలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ టవర్ పట్ల ప్రత్యేక చొరవ చూపారని ఆయన తెలిపారు.

# రాముడి పేరుతో దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

**-నిజమైన రామ భక్తుల మీద కల్తీ రామ భక్తుల దాడి వారి పైన చర్యలు తీసుకోవాలి.**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు డిమాండ్.**



**మొయినాబాద్, ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):**

చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పైన కొంతమంది రాముడి పేరుతో రామభక్తులు అని చెప్పి దౌర్జన్యాలకు పాల్పడి దుర్భాషలాడుతూ తిట్టడం బాధాకరమని అలాంటి దొంగ రామభక్తుల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్. ఈరోజు సాయంకాలం చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకుడు నివాసం దగ్గరికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి శంకరపల్లి మండల కార్యదర్శి పి సుధీర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ కన్య నరసింహారెడ్డి సుధాకర్ గౌడ్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య వెంకటయ్య నాయకులు రఘురాం నారాయణ మధు తదితర నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశం సకల మతాలకు నిలయమైన దేశం అని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి దేశంలో రాముడి పేరుతో రాజకీయాలు రాముడు పేరుతో దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఇది ముమ్మాటికీ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. రాముడు అనే వాడు అందరివాడని కేవలం హిందూ మత వాదులు కొందరికే పరిమితం చేసి రాముడి పేరుతో ప్రజలను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. నిజమైన రామ భక్తులు ఎవరు కూడా ఇతరుల మీద దాడి చేయరని రామరాజ్యం స్థాపన అంటే దౌర్జన్యాలు కాదు అని ఆయన హితవు పలికారు రామరాజ్యంలో కష్టాలు కన్నీళ్లు మహిళలపై హింస అత్యాచారాలు ఉండవని ఈ దేశంలో అన్ని జరుగుతున్నాయని దీనిని ఎలా రామరాజ్యం అంటామని ఆయన అన్నారు. నిజమైన రామ భక్తులు దేశభక్తులు కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు దాడికి పాల్పడిన వ్యక్తులపైన కఠినమైన చర్యలు తీసుకొని శిక్షించాలని మరోసారి దేశంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థులకు నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**వలిగొండ,ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో, విద్యార్థులకు పొగాకు నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన మరియు పరీక్ష సమయంలో ఒత్తిడి నిర్వహణ గురించి జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్,కళ్యాణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పొగాకు మరియు డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి తెలిపారు. స్కూల్ ను పొగాకు రహిత సంస్థగా ప్రకటించి హెడ్మాస్టర్ గారికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసిద్ధ. హెచ్ ఓ లు, ఇస్తారు,ప్రవీణ్ ,రమేష్ ,మరియమ్మ,శోభ ఆశాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పాలకవర్గ అధ్యక్షుల పదవీకాలం పొడిగించండి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 12(ప్రజాక్షత్రం):**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వ్యవసాయ సహకార సంఘముల పాలకవర్గ పదవీ కాలము పొడిగించుటకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల పాలకవర్గము లేఖను రాసి పంపారు. అధ్యక్షులుగా గత ఐదు సంవత్సరములు సంఘముల ఆర్థిక అభివృద్ధి,రైతుల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి సంక్షేమమునకు విరివిగా కృషి చేయుచున్నాము ఇట్టి అభివృద్ధి ఇంకను కొనసాగవలసి ఉన్నది.ఈ సమయంలో మా పదవి కాలము పూర్తి కావలసి ఉన్నందున రైతుల శ్రేయస్సును దృష్టి లో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ పథకములను వెంటనే అమలు చేయుటకు మా పదవి కాలమును పొడగించవలసిందిగా కోరుచున్నామని రైతుల కోసం అహర్నిశలు మేము కష్టపడి మా యొక్క శక్తి మేరకు కృషిచేసి రాష్ట్ర ప్రభుత్వం అందించే హామీలను రైతులకు అందించే దిశగా పని చేస్తామని,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 57 సహకార సంఘముల అధ్యక్షులుగా హామీ ఇస్తున్నామని లేఖను రాసి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదాపూర్వకంగా కలిసి భీమ్ భరత్

**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ బుధవారం భేటీ అయ్యారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో భీమ్ భరత్ తోపాటు చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ మేరకు వారు పలు అంశాలపై సీఎంతో ప్రస్తావించారు. అలాగే పలు సమస్యలను సీఎంకు వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు సరైన న్యాయంతో పాటు తగిన గుర్తింపు కల్పించాలని విన్నవించారు. అదేవిధంగా పార్టీలో నిబద్ధతతో, చిత్తశుద్ధితో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానంతో కూడిన నామినేటెడ్ పదవులు ఇచ్చి, వారి కష్టానికి గుర్తింపు, గౌరవం కల్పించాలని కోరారు. తమ సమస్యలను సానుకూలంగా విని స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ క్యాడర్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పలు అంశాలు, సమస్యలపై తొందరలోనే మళ్లీ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చర్చించేందుకు, తమ సమస్యలు పరిష్కరించేందుకు సీఎం హామీ ఇవ్వడంపై భీమ్ భరత్, కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సీఎంను భేటీ అయ్యేందుకు సహకరించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ, పార్లమెంట్ ఇంచార్జ్ రంజిత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ళ పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, దామర్లపల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, శంకర్ పల్లి మండల సీనియర్ నాయకులు బద్దం కృష్ణా రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, చేవెళ్ళ మండల సీనియర్ నాయకులు మధుసుధాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటా రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుశాంత్, నవాబ్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, నాయకులు సుభాష్ మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానాన్న కొన్న స్థలాన్ని కొందరూ వ్యక్తులు కబ్జాకు యత్నం : రాచమల్ల దయానంద్





**రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం ):**

మానాన్న కొన్న స్థలాన్ని కొందరూ వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నారని, తమ స్థలంలో గతంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రాచమల్ల దయానంద్ అన్నారు.అయితే నను భయభ్రాంతులకు గురి చేసి భూకబ్జాదారులు దానిపై ప్రీకాస్ట్ నిర్మాణం చేస్తున్నారని భూ యజమని రాచమల్ల దయానంద్ ఆరోపించారు. శంషాబాదు మున్సిపాలిటీ పరిధిలోని సంపత్ నగర్ సర్వే నంబర్ 7025/34/2ఆ కి చెందిన సుమారు 1.27 గుంటల స్థలం కోర్టు కేసుల్లో ఉంది. ఈ స్థలం తమది అంటూ ఇరు వర్గాల మధ్య పోరాటం గత కొంత కాలంగా సాగుతోంది. తాజాగా విజయ్ కుమార్,పంకజ్,రామ్ రెడ్డి,రోహిత్ అనే వ్యక్తులు 1.27 గుంటల స్థలంలో ప్రీకాస్ట్ నిర్మిస్తున్నాడు.ఈ విషయాన్ని గమనించిన భూ యజమాని రాచమల్ల దయానంద్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసుల నుండి ఎలాంటి స్పందన రాలేదని దయానంద్ తెలిపారు. వాస్తవానికి ఈ స్థలానికి సంబంధించిన ఇష్యు కోర్టులో ఉన్నదని,కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో కొందరు భూకబ్జాదారులు పోలీసుల సహకారంతో ప్రికాస్ట్,ఏర్పాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కబ్జాదారులకు పోలీసులు కూడా సహకరిస్తున్నారని రాచమల్ల దయానంద్ ఆరోపించారు.వెంటనే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని రాచమల్ల దయానంద్ కోరారు.

# భీమ్గల్ విశ్వకర్మగుట్టపై ఘనంగా విశ్వకర్మ భగవాన్ కు పంచామృతా అభిషేకం



**భీంగల్,ఫిబ్రవరి12(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా,భీంగల్ పట్టణ శివారులోని మోతె రోడ్ మార్గంలో గల విశ్వకర్మగుట్టపై బుధవారం శ్రీ విశ్వకర్మ భగవాన్ కు ఘనంగా పంచామృతా అభిషేకం ను పురోహితులు మల్లెషం ఆచార్యులు,విఠలయ్య లు నిర్వహించారు.పంచామృతా అభిషేక కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై6 భగవాన్ దర్శణం చేసుకుని,తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ విశ్వకర్మ భగవాన్ కు పంచామృతా అభిషేకంను వేదమంత్రాల పూజలతో నిర్వహించి,భగవాన్ దర్శణంకు హాజరైన భక్తులకు తీర్థాప్రసాదాలు అందజేసి, అన్నప్రసాదం అందజేశామన్నారు.శ్రీ విశ్వకర్మ భగవాన్ ఆలయ కమిటి భీమ్గల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెల్పారు.ఈ కార్యక్రమంలో విశ్వసమయం మెట్పల్లి డివిజన్ ఇంచార్జీ అనంతం,గజ్జెల గోవర్ధన్, పవన్,డిష్ చారి,వినోద్, నాగుల భాగ్యవీర్,రాధారపు చందు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి.. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించరా?

**-పి.డి.ఎస్.యు.రాష్ట్ర నాయకురాలు పి.అనుష, కేయూ కన్వీనర్ బాలు**



**హైదరాబాద్ ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరంన్నర కాలం పూర్తికావోస్తున్న ప్పటికి నేటికీ రాష్టానికి విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటని పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు పి.అనూష, కేయూ కన్వీనర్ బాలు తీవ్రంగా ఆక్షేపించారు. బుధవారం కేయూ లో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా పి.అనూష, బాలులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యరంగాభివృద్ధి పట్ల, విద్యార్థుల సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులను కేటాయించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రాథమిక విద్యలో విద్యా హక్కు చట్టానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, మోడీ ప్రభుత్వం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన యూజీసీ ముసాయిదా- 2025 ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అమెరికాలో భారతీయ పౌరులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొనసాగిస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు గణేష్, యాదగిరి, హరికృష్ణ, గని, రాజశేఖర్, రాజకుమార్, సాయి, నాగరాజు, చందన, సాధన, మానస, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన సాయికుమార్ జయ బాబు ట్రస్ట్ సభ్యులు




**గండిపేట ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ జాతి బిడ్డ మందకృష్ణ మాదిగను హైదరాబాద్ లోని తన నివాసం నందు సాయికుమార్,జయ బాబు ట్రస్ట్ మంచిరేవుల ఆధ్వర్యంలో ఆత్మీయకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ లు ఉదయ్ కుమార్, క్రాంతి వారు మంచిరేవుల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి సుమారు 20 డప్పులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉద్యమానికి అందిస్తామని తెలిపారు.

## ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా ఫౌండేషన్ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



**శంకర్ పల్లి ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** భారత మాజీ కుటుంబ సురక్ష పథకంలో ప్రతి ఎక్స్ సర్వీస్ మెన్ చేరాలని తెలంగాణ రాష్ట్ర ఎక్స్ సర్వీస్ మెన్ ప్రతినిధి రమేష్ బాబు జగన్నాథం పేర్కొన్నారు. బుధవారం ఎక్స్ సర్వీస్మెన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అసోసియేషన్ టెన్ ఇయర్స్ సెలబ్రేషన్స్ 2025 సందర్భంగా సీనియర్ ఎక్స్ సర్వీస్ మెన్ ఆఫీసర్లకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్యూటీలో ఉన్నవారు మరణాంతరం కూడా ఈ పథకంలో చేరిన వారి అందరికీ భవిష్యత్తులో చాలా ఉపయోగాలు ఉన్నాయి అన్నారు. వీటికి సంబంధించిన కరపత్రాలను అందరికీ అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్. నరేష్ కుమార్ మాట్లాడుతూ దేశాన్ని కాపాడడానికి సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించే మీ కుటుంబాలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులను విడుదల చేసి గౌరవించాలి అన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు జిలాని, జనరల్ సెక్రెటరీ బొబ్బిలి జగదీశ్వరరావు మాట్లాడుతూ హాజరైన హాజరైన మాజీ సైనికుల వీర గాధలను వారి హోదాలను చక్కగా వివరించారు. ఆ తర్వాత సేవ ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ గారిని శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్మీ కుటుంబాల మహిళలను అసోసియేషన్ కార్యదర్శి ముకుందరావు గౌరవ వందనం చేశారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి పంచమ వార్షికోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి,ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** మండల కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి పంచమ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి, ఉప్పల లింగస్వామి,పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,చిలుకూరు శ్రీనివాస్,దూసరి వెంకటేష్ గౌడ్,చిలువేరు శంకర్,విడం సాయి కిషోర్ నేత,చిలువేరు అంజయ్య (పాల),గణం నరసింహ,క్రై మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేశం,ఉప్పల నాగరాజు,కొండ నవీన్,రిపోర్టర్ సింగం కృష్ణ,భానోత్ బాలకిషన్ నాయక్,కర్నాటి నవీన్,సురపల్లి భాను,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ భవనాలకు అడ్డాగా మారిన నర్సంపేట

-అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి

-నర్సంపేట పట్టణంలో యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా భావన నిర్మాణాలు

-అక్రమ నిర్మాణదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

-నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎం సిపిఐ (యు) ఆందోళన..



**నర్సంపేట ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సంపేట పట్టణంలో అక్రమ భవనాలను నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎం సి పి ఐ%ళి% యు%రి% పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు .నర్సంపేట పట్టణంలో నెక్కొండ రోడ్డులో గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనకాల నెక్కొండ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే దారిలో, ద్వారకపేట రోడ్డులో రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లే దారిలో అక్రమంగా నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎం సిపిఐ%ళి% యు %రి%రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలపై వినతిపత్రం అందజేయడం జరిగింది అన్నారు. మున్సిపల్ అధికారులు కేవలం మామూళ్లకు అలవాటు పడ్డారని ,సామాన్య ప్రజలు ఒక ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే నెలల తరబడి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగిన పర్మిషన్ ఇవ్వకుండా, అదే డబ్బున్న బడాబాబులు డబ్బులకు ఇవ్వగానే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ యదేచ్ఛగా దోపిడి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం సి పిఐ%ళి% యు%రి% డివిజన్ నాయకుడు అనుమాల రమేష్, విద్యార్థి సంఘం నాయకురాలు గణిపాక బిందు, టౌన్ నాయకులు బైరబోయిన నరసయ్య జన్ను విజయ దొమ్మాటి విమల జి లక్ష్మి జే , సమ్మక్క, అరుణ తదితరులు పాల్గొన్నారు .

## గోపాల్ పెట్టా,రేవల్లి,ఏదుల మండలాలలో పర్యటించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి.

**వనపర్తి,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ కుదేలయ్యాయనీ, నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం,రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తులు ఇస్తున్నారని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేసి ఉంటే ప్రజలు ఇంత ఇబ్బందులు పడేవారు కాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పూర్తిస్థాయిలో అందిస్తున్నామని చెప్పారు. పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని గోపాల్ పేట,రేవల్లి, ఏదుల మండలాలలో ఆయన పర్యటించి,బిటి రహదారుల నిర్మాణాలకు,గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో సిసి రహదారుల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు,భూమి పూజలు చేశారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ కాలనీలా బలోపే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని,ఈ క్రమంలోనే ప్రభుత్వం మంజూరు



చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు తాను ప్రారంభాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం బేస్మెట్ లెవెల్ లో ఉన్న ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన నాలుగు,ఐదు రోజులు లక్ష రూపాయలు నిధులు వారి వారి ఖాతాలలో జమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గ్రామ గ్రామాన మహిళలతో గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరు ఇబ్బంది పడకుండా ఉంటారని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి,జయపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య,ఆయా మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

-నడిగడ్డ... బీసీల అడ్డా!

-గద్వాల కోటపై బీసీ జెండా ఎగరేద్దాం.

-బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.



**వనపర్తి,ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన స్థానిక నాయకులు రవీందర్ గౌడ్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లను నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికపై బీసీ సమాజం ఆందోళన చెందుతుందన్నారు. గత 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పుడు కూడా అలాగే జరుగుతుందేమో అన్న అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన రిపోర్టును పునః సమీక్షించి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచి చట్టం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదింపచేసేందుకు కృషి చేయాలన్నారు. బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయవద్దని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అన్ని జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దించుతామని, బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, కచ్చితంగా గెలిచేలా వ్యూహాత్మక ఎత్తుగడలు అనుసరించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు అగ్రకుల నాయకులు కుట్రలు చేస్తుంటారని, ఈ సంస్కృతి ఈ జిల్లాలో అధికంగా ఉందని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని,వాటిని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ కులాలు ఏకమై బీసీ అభ్యర్థులను గెలిపించి గద్వాల కోటపై బీసీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఏసి గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్,వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తెలుగు నాగరాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షులు బోయ ఈదన్న,వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ నాయకులు రాఘవేందర్ గౌడ్,దేవర శివ,గంగాధర్ గౌడ్, వసంత చారి,చెలిమిల్ల రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమైఖ్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ క్యాలెండర్ ఆవిష్కరణ




**చేవెళ్ల,ఫిబ్రవరి 12,(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో సమైక్య హ్యూమన్ రైట్ మండల ప్రధాన కార్యదర్శి దిమిటి రాజు కౌకుంట్ల గ్రామంలోసందర్శించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య,ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు రాజేందర్,అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో మాట్లాడుతూ డ్రగ్స్ కు,మద్యపాననికి,చెడు అలవాట్లకు బానిస కాకూడదాని,ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేసిన, చెడుగా ప్రవర్తించిన,వెంటనే తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులకు గాని తక్షణమే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు బిక్షపతి,అనిల్, ఉపాధ్యాయులు నర్సింలు,వెంకటేశం జాన్సన్,వెంకటేశం జనార్ధన్,రాములు మధుసూదన్,మధుకర్, చిన్నికృష్ణ సుజాత,లలిత తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచితంగా కంటి పరీక్షలు





**నారాయణపురం,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ హెచ్డిఎఫ్సి మినీ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో సుమారు 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు.అదేవిధంగా ఆపరేషన్ అవసరమైన వాళ్ళకి సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మునగాల రమణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ,ముత్యాల విజయ్, గోపాల్ పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం



**నాంపల్లి,ఫిబ్రవరి 12: (ప్రజాక్షేత్రం):** బుధవారం నాడు కేతేపల్లి గ్రామంలో లేజర్ ఆప్టికల్స్ దేవరకొండ వారిచే స్వేరో విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. శిబిరానికి అతిథిగా విచ్చేసిన కేతేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదులు గ్రామీణ ప్రాంతలలో ఉన్న ప్రజలు వ్యవసాయానికి ఇచ్చినటువంటి శ్రద్ధ తమ ఆరోగ్యలకు ఇవ్వరని పేర్కొన్నారు.సిటీలో ఉన్న ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకోవచ్చిన సంఘ నాయకులకు అభినందలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చారి, సురేష్ ,నవీన్ ,స్కూలు టీచర్ గాదేపాక వేళాద్రి, కాశిమల్ల జంగయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏపి కోళ్ల లను తెలంగాణ లోకి రాకుండా చేక్ పోస్టు ఏర్పాటు

**అలంపూర్ ఫిబ్రవరి 12** జోగులాంబ గద్వాల జిల్లా పుల్లూరు గ్రామం దగ్గర ఏపీలో బ్లడ్ ఫ్లూ వైరస్ కారణంగా భారీ సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయన్న కారణంగా ఏపీ నుండి తెలంగాణ లోకి కోళ్ల లోడుతో వస్తున్న లారీలను రాకుండా పుల్లూర్ టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన పోలీసులు, అడ్డుకొని వెనక్కి జిల్లా వెటర్నరీ అధికారులు అడ్డుకొని వెనక్కి పంపుతున్నారు.

# నాంపల్లిలో అబ్బురపరిచిన గాంధీజీ విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవం

**-స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం:ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**



**నాంపల్లి,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నాడు గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో నాంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో జరిగిన సీఎం కాన్వాయ్ లో సీఎం మరియు మంత్రులు నిజంగా నాంపల్లికి వచ్చారా అని ప్రజలు ఆసక్తిగా తిలకించారు.మంత్రులుగా నటించిన విద్యార్థులు త్వరలోనే నాంపల్లిలో బస్టాండ్ ఏర్పాటు,రెవిన్యూ డివిజన్ ఏర్పాటు,30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,రెండు వరుసలలో ప్రధాన రోడ్లు లైటింగ్ తో ఏర్పాటు అవుతాయని వాగ్దానం చేశారు.ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు కలెక్టర్,డీఈవో,ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది.స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేశ్వర్లు,చిల్కూరి రామేశ్వరి,సత్యనారాయణ మూర్తి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి కిష్టపరుకు పదోన్నతి



**వలిగొండ,ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆలు పెరగని పోరాటాలు చేసి,వందలాది బైండోవర్ కేసులు మీద పెట్టుకొని,నల్లగొండ జిల్లా జైలులో 29 రోజులు జీవితం గడిపి,తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలో అంచలంచలుగా పనిచేస్తూ,మంగళవారం రోజున రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సుల్తానా యాదగిరి,సెక్రటరీ అండ్ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి,చంద్రన్న ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టఫర్ ను నియామకం చేయడం జరిగింది.ఈ నియామకం పట్ల సంగిశెట్టి క్రిస్టఫర్ హర్ష వ్యక్తం చేస్తూ,నా మీద నమ్మకంతో అతిపెద్ద బాధ్యత అప్పగించినందున తెలంగాణ ఉద్యమకారులకు కలుపుకుంటూ,అటు ప్రభుత్వంతో మధ్యవర్తిగా హక్కుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం పని చేస్తానని అన్నారు.జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 25 వేల ఫించన్, 25 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజాక్షేత్రం కథనానికి కదిలిన అధికారులు

**-జెసిబి లతో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చివేత**
**-ప్రజాక్షేత్రం కథనానికి స్పందించిన అధికారులు**




**చేవెళ్ల,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** ప్రజాక్షేత్రం దినపత్రికలో వరుసగా కథనాలు ప్రచురించడం తోచేవెళ్ల మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ గ్రామంలోని సర్వే నంబర్ 582,583లో నిర్మిస్తున్న అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణాలను,టౌన్ ప్లానింగ్ అధికారులు,మల్లారెడ్డి గూడ కార్యదర్శి,అధికారులు బుధవారం కూల్చివేశారు. ఫిర్యాదులు,వార్త కథనాలతో స్పందించిన అధికారులు కూల్చివేతలకు వెల్లిన గ్రామ కార్యదర్శినీ ఫామ్ హౌస్ కాంట్రాక్టర్ అడ్డుకోవడంతో పలుమార్లు వెనుదిరిగారు.ఇదే కథనాల్లో ప్రజాక్షేత్రం దినపత్రికలో తరువాయి మూడు రోజుల పాటుగా వస్తున్న అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణానికి ఈరోజు అధికారులూ స్పందించి అక్రమ ఫామ్ హౌస్ నీ జెసిబి లతో కూల్చివేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.

**-టీయుడబ్ల్యూజే-ఐజేయు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేత.**
**-తాండూరులో ప్రెస్ భవన్ ఏర్పాటుకు తోడ్పాటు.**
**-జర్నలిస్టులందరి బీమాకు ఆర్థిక చేయూత అందిస్తాం**
**- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడి.**



**పెద్దేముల్ ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** జర్నలిస్టులందరి సమస్యలను పరిష్కరించాలని బుధవారం తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డికి టీయూడబ్ల్యూజే-ఐజేయు డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అర్హులైన, నిజమైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కాగా హైదరాబాద్ రోడ్డు మార్గంలోని జీపీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారిలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి తాండూరు పట్టణంలో ఖాళీగా ఉన్న దూరదర్శన్ కేంద్రంలోని భవనంలో తాత్కాలిక ప్రెస్ భవన్ ఏర్పాటు చేసేందుకు చొరవ చూపించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులు అందరికీ డబల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలోని జర్నలిస్టులందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. యూనియన్ సభ్యులు కోరిన విధంగా ప్రెస్ భవన్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో జర్నలిస్టుల ప్రమాద బీమా సౌకర్యానికి తనవంతుగా ఆర్థిక చూయూతను అందిస్తామని హామి ఇచ్చారు.ముఖ్యంగా చాలాకాలంగా ఎదురు చూస్తున్న నిజమైన, అర్హులైన పేద జర్నలిస్టులందరికి డబుల్ బెడ్ రూం. లేదా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. దశల వారిగా అర్హులైన ప్రతిఒక్కరికి ఇండ్లను మంజూరు చేయించేలా దృష్టిసారిస్తామన్నారు. మరోవైపు అంతారం గుట్టపై ఉన్న జర్నలిస్టుల కాలనీలో భూమి సర్వే పనులను పరిష్కరించేలా చూస్తామన్నారు.

**హౌజింగ్ కమిటి ఏర్పాటు.**

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఎంపిక కోసం టీయూడబ్ల్యూజే-ఐజేయూ హౌజింగ్ కమిటిని ఎన్నుకున్నారు. తాండూరు పట్టణ కమిటి సభ్యులుగా రామకృష్ణ, గోపాల్, తాండూరు మండల కమిటి సభ్యులుగా సంగమేష్, యాలాల మండల కమిటి సభ్యులుగా జావిద్, బషీరాబాద్ మండల కమిటి సభ్యులుగా శివకుమార్, పెద్దేముల్ మండల కమిటి సభ్యులుగా కృష్ణలను ఎన్నుకున్నారు.

# ఘనంగా "కోడిగుడ్ల" శ్రీధర్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలియజేసిన 41 వ వార్డు కార్యకర్తలు, ప్రజలు**



**విశాఖపట్నం,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజకీయంగా అండదండగా ఉండే 41వార్డు ప్రజలకు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని వైసిపి క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ తెలియజేశారు.41 వార్డు కార్పొరేటర్ కార్యాలయంలో కోడిగుడ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సాలువాలు,పుష్పగుచ్చాలు అందజేసి గజమాలతో సత్కరించారు.కోడిగుడ్ల శ్రీధర్ మాట్లాడుతూ 41 వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని,త్వరలో డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం, సామాజిక భవనాలు,రోడ్డు నిర్మాణాలు అందుబాటులో రానున్నాయని వెల్లడించారు. అలాగే తమ వార్డులో పేదలు నిర్మిస్తున్న భవనాలపై కొంతమంది రాజకీయ నేతలు ముసుగులో దందాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.వార్డులో కార్పొరేటర్ బాధ్యతగా కోడిగుడ్ల పూర్ణిమ,శ్రీధర్ అనేవాళ్లు పేదలకు అండగా ఉంటారని గుర్తు చేశారు. తాను సొంత నిధులతో సేవా కార్యక్రమాలు కాకుండా, ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. దోపిడీదారుల నుండి ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే ఎదుర్కొనే చర్యలు తీసుకుంటామని కోడిగుడ్ల శ్రీధర్ తెలియజేశారు.

# ఆరూరు లో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ,ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో అనారోగ్య కారణాలవల్ల సుంకిశాల పరమేష్ అతని తండ్రి సుంకిశాల యాదయ్య మరణించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ,రూ.25 వేలు ఆర్థిక సహాయంను డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కొణితల కరుణాకర్,యాదవ సంఘం అధ్యక్షుడు కసిరిబోయిన లింగయ్య, ముత్యాలు,చెమ్మయ్య, వినోద్,జినకల మల్లేష్ ,లింగస్వామి, బోగారం కిష్టయ్య,శంఖశాల వెంకటేష్ పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ.

**-కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా ఏఎంసి డైరెక్టర్ మల్లేశం జన్మదిన వేడుకలు.**
**-జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పలు రకాల ఆట వస్తువుల పంపిణీ.**





**పెద్దేముల్ ఫిబ్రవరి12(ప్రజాక్షేత్రం):** జననేత పెద్దేముల్ మండల మాజీ జెడ్పిటిసి, తట్టెపల్లి సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమయంలో శాలువా, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తన జన్మదినాని పురస్కరించుకొని.. జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల విద్యార్థులకు పలు రకాల ఆట వస్తువులను, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తట్టేపల్లి సొసైటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభ రాణి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, తట్టేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, కోటిపల్లి ఏఎంసి డైరెక్టర్ ఇక్బాల్, తాండూర్ ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి మినహాజ్, మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల పెంటప్ప, నక్క రాజారత్నం, రొంపల్లి మల్లయ్య, కోయిర్ రవిశంకర్, షబ్బీర్, మాజీ వార్డ్ మెంబర్ ఫయాజ్, సంజీవ్ కుమార్, రాజు, ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉంద్యాల గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరము

**చిన్న చింతకుంట మండలం ఫిబ్రవరి 12**

కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్ నగర్ జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో చిన్న చింతకుంట మండల పరిధి గ్రామమైన ఉంద్యాల గ్రామంలో ఉచిత కంటి పరీక్షా శిబిరము నిర్వహించనున్నారు ఈ శిబిరంలో కంటి చూపు బాధితులు చూపు మందగించడం దగ్గర చూపు దూరపు చూపు కంటి పొరలు తో కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 50 సంవత్సరాల పైబడ్డ వారు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరంలో పాల్గొని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కంటి నిపుణులచే పరీక్షలు నిర్వహించుకుని వారి సలహా సూచనలతో కంటి పొరలు ఉన్నవారికి కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి మహబూబ్ నగర్ తీసుకువెల్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు వారికి సొంత వాహనంలో తీసుకెళ్లి భోజన వసతులు కల్పిస్తారు ఆపరేషన్ అనంతరం వారి వాహనంలో గమ్యస్థానానికి ఉంద్యాల గ్రామానికి తీసుకొని వస్తారు ఈ అవకాశాన్ని కంటి చూపు బాధితులు వినియోగించుకోవాలని క్యాంప్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలిపారు శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఓటర్ గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డ్ లేదా ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని రాగలరని తెలియజేయడమైనది ఈ శిబిరము ఉంద్యాల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడును ఉంద్యాల గ్రామ ప్రజలు యువకుల ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించడం జరిగినది కావున మండల పరిసర గ్రామాల కంటి చూపు బాధితులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోగలరని తెలియజేయడమైనది.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి.

**-మాజీ జెడ్పిటిసి ధారాసింగ్.**
**- ఘాజీపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం.**



**పెద్దేముల్ ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి కార్య క్రమాలు జోరు అందుకున్నాయి అని ధారాసింగ్ అన్నారు. దీంట్లో భాగంగా పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామంలో రూ.6 లక్షల ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ జెడ్పిటిసి దారసింగ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో తాండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పలు అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ధారాసింగ్, మాజి కోఆప్షన్స్ సభ్యులు నసీర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, బంగరి నర్సింలు, బిచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా కళా ఉత్సవము అవార్డు అందుకున్న కంకణాల రాజేశ్వర్



**భీంగల్, ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాద్ కు చెందిన తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కళలు ,సాహిత్యం ,సంస్కృతి, కవులు,కళాకారుల సమ్మేళనం (ఆట,పాట, మాట, ధూం ధాం) కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వరకు కొనసాగింది.కళా సంస్థ ఆహ్వానం మేరకు ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ ఈ సమ్మేళనంలో పాల్గొని "జీవితం" అనే కవితా శీర్షికన కవితా పఠనం చేసి అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి (భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత) కంకణాల రాజేశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికను బహుకరించి,ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక కళామండలి రాష్ట్ర అధ్యక్షురాలు పాట రాజశ్రీ,పాట మహేష్ తో పాటు నిజామాబాద్ జిల్లాకు చెందిన సాంస్కృతిక సారథి కళాకారుడు రాంపూర్ సాయి తెలంగాణ సాంస్కృతి కోద్యమ కళాకారుడు పొగరి సంజీవ్ తెలంగాణ నలు దిక్కుల నుండి విచ్చేసిన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు



**గద్వాల,ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈడిగ మహేష్ గౌడ్ ఎం.హనుమంతు కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సహాయకులు పరిసరాం పాల్గొన్నారు.

## తారకరామ కళ్యాణమండప పునఃనిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి

**-జీవీఎంసీ అధికారులను ఉద్దేశించి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆగ్రహం**



**గాజువాక, ఫిబ్రవరి 12(ప్రజాక్షేత్రం):** దివంగత ఎం.వి.వి.ఎస్.మూర్తి సుమారు మూడు దశాబ్దాల క్రితం అందుబాటులోకి తీసుకువచ్చిన తారకరామ కళ్యాణమండప పునఃనిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. తెలుగు జాతి కీర్తి పతాకం నందమూరి తారక రామారావు మీద అభిమానంతో పేరుతో ఎం.వి.వి.ఎస్.మూర్తి అప్పట్లో, ఈ కళ్యాణ మండపం నిర్మించారన్నారు. ఇదే విషయమై ఆయన బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతం తుంగ్లాంలో 1995వ సంవత్సరంలో అప్పటి విశాఖ ఎం.పీ ఎం.వి.వి.ఎస్.మూర్తి మూర్తి ఎంపీ నిధులతో తారకరామా కళ్యాణ మండపాన్ని స్థానిక ప్రజల అవసరాల కోసం నిర్మించారని తెలియజేశారు. అయితే కాలక్రమంలో మండపం మరమ్మతులకు గురి కావడంతో జీవీఎంసీ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది మార్చి 12వ తేదీన టెండర్లను కూడా పిలిచి.. జీవీఎంసీ గుర్తింపు పొందిన ఎస్.ఎన్.ఎంటర్ప్రైజెస్ కు నిర్మాణ పనులను అప్పగించిందన్నారు. ఈ క్రమంలోనే నేల సామర్థ్యాన్ని తెలియజేసే సాయిల్ టెస్ట్ పరీక్షలు కూడా విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ప్రారంభించి పునాదులు తవ్విన దశలో కళ్యాణ మండపం నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. కళ్యాణ మండపం నిర్మించే ప్రాంతంలో చెరువు ఉందని కారణం చెబుతూ జీవీఎంసీ అధికారులే నిర్మాణాన్ని నిలిపివేయించారన్నారు. ఈ ప్రాంతంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ (సి.ఈ) గా బాధ్యతలు స్వీకరించిన పి.శివ ప్రసాద్ రాజు వచ్చిన తర్వాతే నిర్మాణ పనులను నిలిచిపోయాయని రామ్ ఆరోపించారు. ఈ క్రమంలోనే స్థానికులు ఆందోళన చెందుతున్నారని రామ్ పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు కూడా గతంలో కళ్యాణమండపం నిర్మాణ పనులలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్నారని, ఈ సందర్భంగా రామ్ తెలిపారు. భవన నిర్మాణానికి అన్ని రకాల అనుమతులను ఇచ్చిన జీవీఎంసీ ఇప్పుడు పనులకు అడ్డు చెప్పడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు అన్నింటిలోకి గాజువాక నియోజకవర్గం లోనే ప్రజలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. గాజువాక ఎమ్మెల్యే మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక లోనే ఉన్న తుంగ్లం గ్రామంలో అభివృద్ధి పనులకు.. అధికారులు అడ్డు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. పరిస్థితి ఇక్కడే ఇలా ఉంటే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతంలో అభివృద్ధి పనులు ఏ విధంగా కొనసాగుతాయని రామ్ సందేహం వ్యక్తం చేశారు. తక్షణమే జీవీఎంసీ అధికారులు కళ్యాణ మండపం పనులు ప్రారంభమయ్యే విధంగా అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళతామన్నారు. మరోవైపు విశాఖ ప్రస్తుత ఎంపీగా వ్యవహరిస్తున్న భరత్ తన తాత ఎంవీవీఎస్ మూర్తి ఎన్టీఆర్ మీద అభిమానంతో నిర్మించిన కళ్యాణ మండపం తిరిగి ప్రజలకు అందుబాటులోకి రావడంలో కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి కాకి శ్రీదేవి, ఎక్స్ కౌన్సిలర్, కొల్లి అప్పల రెడ్డి, అధ్యక్షులు గ్రామ అభివృద్ధి సంఘం, కోన తాతారావు, సలాది అచ్చిబాబు, నావన సింహాచలం, పెట్లి అర్జున్, బలంకి అప్పారావు, డాక్టర్ శ్రీనివాస్, మజ్జి రాజు, ఎం.ఎల్.పి.రాజు, అధిక సంఖ్యలో మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఎసి ఎర్రవల్లి మండల అధ్యక్షునిగా బోయ ఈదన్న నాయుడు



**గద్వాల,ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** బిసి పొలిటికల్ జెఎసి ఎర్రవల్లి మండల అధ్యక్షునిగా బీచుపల్లి గ్రామానికి చెందిన బోయ ఈదన్న నాయుడు ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బోయ ఈదన్న మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి మండల బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి,జిల్లా అధ్యక్షులు నరసింహా యాదవ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రోటోకాల్ పాటించకుండా బ్రమ్మోత్సవాలు ఎలా జరుపుతారు

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.**



**నర్వ మండలం ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** జడ్చర్ల పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి వారి బ్రమ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మకి ఎలాంటి సమాచారం లేకుండా, ఆలయకమిటీ ముద్రించిన కారపత్రాలలో ప్రస్తుత ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్యెల్యే ల పేర్లు పెట్టి, ప్రస్తుత పార్లమెంట్ సభ్యురాలి పేరును పెట్టకపోవడం, ఎంపి గుత్తాని అవమానించడం కాదా అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ఆలయకమిటీ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ నరహరి భీమసేనాచార్యని ప్రశ్నించారు. ఏడుమంది ఎమ్యెల్యేలని కాదని (ముఖ్యమంత్రి నియోజకవర్గంతో సహా) మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటరు మహాశయులు శ్రీమతి అరుణమ్మకి బ్రమ్మరథం పట్టి గెలిపించుకుంటే, ఒక మహిళా ఎంపీకి ముందస్తు సమాచారం లేకుండా, బ్రమ్మోత్సవాలు ఎలా జరుపుతారని దుయ్యబట్టారు. తన నియోజకవర్గంలో అలుపెరుగకుండా, అవిశ్రాంతంగా అభివృద్ధి పనులలో పాలుపంచుకుంటూ తిరుగుతున్న అరుణమ్మకి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మీ ఇష్టానిసారం వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోమని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి హెచ్చరించారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో 10 క్లాస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, పాఠశాలలో మౌలిక వసతులను పట్టించుకోలేదని, పదేళ్ల పాలనలో టీచర్ల నియామకాలను చేపట్టలేదని, విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతో పాటు 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, 15 ఏళ్ల తర్వాత సుమారు 19,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, స్కూలు ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ చేశామని, పదేళ్లలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. దేవరకద్ర నియోజకవర్గం లో పదేళ్లు అధికారంలో ఉండి, కనీసం డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేయలేకపోయారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు ఏర్పాటు చేశామని తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలని, పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు, ప్రభుత్వ



పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని, విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుందని తెలిపారు, చదువుకుంటే ప్రపంచాన్ని చేయించవచ్చని అన్నారు, తాను, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా, పాఠ్యపుస్తకాల నుండి క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ క్లాసులకు అనుసంధానమయ్యేలా నిపుణులైన అధ్యాపకులతో తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ తయారు చేయించడం జరిగిందని, ఈ స్టడీ మెటీరియల్ ను మండల విద్యార్థులతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని 10 తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు



**గద్వాల ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడిగ మహేష్ గౌడ్ ఎం.హనుమంతు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ సహాయకులు పరిసరాం మరియు ఇతరులు పాల్గొన్నారు.

## భక్తజనసంద్రంతో నిండిన జమ్ములమ్మ దేవాలయం



**గద్వాల ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** నడిగడ్డ భక్తుల ఇలవేల్పు జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ దేవత పరశురామ స్వామి దేవాలయాలలో మాఘ శుద్ధ పౌర్ణమి జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. కర్ణాటక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు వాహనాలలో వచ్చి అమ్మవారికి దాసంగాలు సమర్పించారు. పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులకు నియంత్రించారు.

## ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు కౌన్సిలింగ్ ను నిర్వహించిన ఏరియా సింగరేణి

**కొత్తగూడెం ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం): బుధవారం** కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 84 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న గా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ ను కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 84 దరఖాస్తులకు గాను 39 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 07 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు మరియు 38 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం ఎం. వెంకటేశ్వర రావు, తో పాటు కొత్తగూడెం ఏరియా



ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ సివిల్ డిపార్ట్మెంట్ రాజారామ్ మరియు సీనియర్ పిఓ ఎం.మురళి, జి సంఘమిత్ర, మరియు ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## ఆకట్టుకున్న ఎద్దుల బండలాగుడు పోటీలు.

**- ప్రారంభించిన నర్వ మండల ఎంపీడీవో శ్రీనివాసులు**



**నర్వ మండలం ఫిబ్రవరి 12 (ప్రజాక్షేత్రం):** నర్వ మండలం లోని రాంపూర్ గ్రామ సమీపంలో మటం దగ్గర శ్రీ శ్రీ శ్రీ సద్గురు శరణ శంకర సిద్ధ లింగ మహారాజ మహోత్సవ జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన ఒంగోలు జాతి గిత్తల నాలుగు పళ్ళ బండలాగుడు పోటీలకు మొదటి నుండి ఆరు బహుమతుల వరకు నిర్ణయించిన విధంగా నగదు రూపంలో రాంపూర్ గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ , మండల నాయకుల చేతులమీదుగా గెలుపొందిన వారికి నాగన్న శ్రీనివాసరెడ్డి డిసిసి జిల్లా జనరల్ సెక్రెటరీ మరియు నర్వ మండల ప్రధాన కార్యదర్శి నాగన్నకి వివేకవర్ధన్ రెడ్డి పై వారిచేత విజేతలకు బహుమతులు అందజేయించారు. అలాగే రాంపూర్ గ్రామానికి చెందిన గౌస్ మాజీ సర్పంచ్ మరియు రామచంద్రారెడ్డి వారి సొంత అభిమానంతో కన్సోషన్ ప్రైజ్ లు కూడా విజేతల ను అభినందిస్తూ అందించారు. నగదు బహుమతి లక్ష రూపాయల మేరకు అందజేసిన నాగన్న బ్రదర్స్ ను నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ తో పాటు మండల కార్యవర్గం రాంపూర్ గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఇలాంటి ఆధ్యాత్మికమైన దైవ కార్యక్రమములో రైతులను ప్రోత్సహించే విధంగా గొప్ప కార్యక్రమాలు మున్ముందు ఎన్నో చేయాలని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.

# స్వదేశీ భావజాలంతో దేశం ఆర్థికంగా మనుగడ సాధిస్తుంది



-స్వదేశీ మేళాతో ఉత్పత్తులు, వ్యాపారులకు, కళాకారులకు గుర్తింపు..

(ప్రజాక్షేత్రం) దినపత్రిక కరీంనగర్ జిల్లా,

ప్రతినిధి: సాయినిమల్లేశం కరీంనగర్: స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళాతో స్థానిక కళాకారులు , ఉత్పత్తులు , వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడంఅభినందనీయమని , స్వదేశీ భావజాలం కలిగి ఉండి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా, కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తుందని స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి జగదీష్ జి , రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ తెలంగాణ పూర్వ సంఘ్ చాలాక్ బుర్ల దక్షిణామూర్తి అన్నారు. బుధవారం స్వదేశీ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారూ మాట్లాడుతూ ముఖ్యంగా స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధి తో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సహకారం చేసే అద్భుత తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడంలో సహాయపడుతుందని , ప్రజలు స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానంగా స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా తో పాటుగా ఉద్యోగం, వ్యాపారం లల్లో రాణించలని, ఉద్యోగం ఇచ్చే స్థాయి కి ఎదగాలని ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరిండిన్డెంట్ సుంకర శ్రీనివాస్ , ఐ వి వై స్కూల్ చైర్మన్ పసువుల మహేష్ సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై పై సూచనలు చేసి, విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దికోవడానికి పలు ఉదాహరణలు చెప్పారు. . ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు ముక్క హరీష్ బాబు, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి




(ప్రజాక్షేత్రం) న్యూస్ మంచిర్యాల :లక్షెట్టిపేట

లక్షెట్టిపేట మండలం బలరావుపేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై లక్షెట్టిపేట ఎస్సై, సతీష్ సిబ్బంధితో కలిసి దాడి చేసి 7 గురు పేకాటరాయుళ్ళను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగింది. పట్టుబడిన పేకాటరాయుల్లా నుండి 5బైకులు 6సెల్ ఫోనులు 13వేల రూపాయల నగదును స్వాదీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

**పట్టుబడిన పేకాటరాయుళ్ళు**

బత్తుల రమేశ్ ,కోన తిరుపతి ,బేర రాజయ్య ,సంగ ఒధయ్య ,గోర్క మల్లేష్,వనపర్తులసుధాకర్ ,మండేసత్తన్న....లక్షెట్టిపేట్ ఎస్సై సతీష్ వివరాలను వెల్లడించారు

# మేడారం చిన్న జాతర.. 200 ప్రత్యేక బస్సులు



(ప్రజాక్షేత్రం) న్యూస్ మేడారం

ములుగు జిల్లాలోని మేడారంలో సమ్మక్క, సారలమ్మ చిన్న జాతర ప్రారంభమైంది. రూ. 5.30కోట్లతో ప్రభుత్వం జాతరకు ఏర్పాట్లు చేసింది. మేడారం వెళ్లే భక్తుల కోసం 200 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తుండడంతో, వెయ్యిమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జంపన్నవాగు వద్ద జల్లు స్నానాలు, దుస్తులు మార్చుకునేందుకు గదుల ఏర్పాటు చేశారు.

# డంప్ యార్డు ఎత్తివేయాలి

-నర్సాపూర్ ప్రాంతానికి పొంచి ఉన్న ప్రమాదని తొలగించాలి

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

(ప్రజాక్షేత్రం) న్యూస్, నర్సాపూర్ తాలూకాప్రతినిధి

మెదక్ జిల్లా ప్రాంతంలోని సంగారెడ్డి జిల్లా పరిధిలో గుమ్మడిదలమండలంప్యారానగర్, నల్లవలి గ్రామంలో ఏర్పాటు చేసిన డంప్ యార్డు ను వెంటనే ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు బుధవారం నర్సాపూర్ లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కు సమీపంలో ఉన్న నర్సాపూర్ అడివి ప్రాంతం అనేకమంది ప్రయాణికులకు సుందర అడవిగా ఉన్నదని వివిధ ప్రాంతాల నుండి ప్రభుత్వ సెలవుల రోజులలో అనేకమంది నర్సాపూర్ అడవిని సందర్శించడంకోసం వస్తువుంటారని అలాంటి అడవిలో హైదరాబాద్ నుండి చెత్త చేద్దరం తీసుకొచ్చి నర్సాపూర్ పారానగర్ నల్లవల్లి అడవిలో వేయడం మూలంగా ప్రయాణికులు, నర్సాపూర్ ప్రాంత ప్రజలకు గుమ్మడిదల మండల ప్రజలకు తీవ్ర ప్రమాదంగా మారుతుందని గుర్తుచేశారు. ప్యారానగర్, నల్లవలి గ్రామాలలో పూర్తిగా రైతులు కూరగాయలు పండిస్తారని ఆ కూరగాయలు అనేక ప్రాంతాలలో అమ్ముత్తారని ఆ కూరగాయలు డంప్ యార్డు మూలంగా కలుషితమై తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితిస్తుందని గుర్తుచేశారు. నర్సాపూర్ రాయరావు చెరువు పూర్తిగా ప్యారానగర్, నల్లవలి ప్రాంతం నుండి వచ్చే వరదనీటితోనే చెరువు నిండుతుందని డంప్ యార్డు మూలంగా కుళ్లిపోయిన వ్యర్థపు విషపురిత నీరు చెరువులో కలవడం మూలంగా భూగర్భ జలాలు కలుషితమై ఈ ప్రాంత ప్రజలకు పంటలు పండించలేక వలసలు వెళ్లే దుస్థితి భవిష్యత్తు లో ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయరావు చెరువు అలుగు పారడం మూలంగా అనేక గ్రామల చెరువులలోకి నీరు



వెళ్లడం కారణంగా ఇతర గ్రామాలలో కూడా చెరువులు కలుషితమైతయని గుర్తుచేశారు. రాయరావు చెరువు కట్ట నర్సాపూర్ పట్టణ ప్రజలందరికీ మంచి ఆక్సీజన్ ఇచ్చే కేంద్రంగా ఉదయం సాయంత్రం వాకింగ్ కేంద్రంగా ఉందన్నారు. మున్సిపల్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణానికి అనేక మండలాల నుండి ప్రయాణికులు, విద్యార్థులు వస్తుపోతుంటారని డంప్ యార్డు మూలంగా నర్సాపూర్ వెనుకపడటమే కాకుండా అన్ని రంగాలలో తీవ్రమైన ప్రభావం ఉంటుంది కాబ్బటి వెంటనే ప్రభుత్వం స్పందించి డంప్ యార్డు ను పూర్తిగా ఈ ప్రాంతంలో రద్దు చేసి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న గ్రామ, వార్డు స్థాయిలో ప్రజా, కార్మిక, విద్యార్థి, రైతు, కూలి, ఉద్యోగ సంఘాలతో పెద్ద ఎత్తున్న ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, మల్లేశం, సురేష్, నరేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

# జీడిమెట్ల టియస్ఐఐసి కాలనీలో వీధి కుక్కల సమస్య- ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి (ప్రజాక్షేత్రం)

హైదరాబాద్: నగరంలో వీధి కుక్కల సమస్య రోజురోజుకు పెరిగిపోతోంది. ముఖ్యంగా టియస్ ఐఐసి కాలనీలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. పిల్లలు, పెద్దలు బయటికి వెళ్లేందుకు కూడా భయపడుతున్నారు. వీధి కుక్కల గుంపులు కాలనీలో సంచరిస్తూ, ప్రజలను బెదిరిస్తున్నాయి. కొన్నిసార్లు చిన్నారులపై, వృద్ధులపై దాడులు చేస్తున్న ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

**ప్రజల ఆందోళన:-**

ప్రస్తుతం కాలనీలో వందల సంఖ్యలో వీధి కుక్కలు ఉన్నాయి. రాత్రివేళల్లో వీటి అరుపులు, విస్తృతంగా తిరుగడాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు స్కూల్‌కి వెళ్లేటప్పుడు, ఆటలాడేటప్పుడు ప్రమాదం లేకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ప్రభుత్వం స్పందించాలి**

ప్రజలు ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులు దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కుక్కల సంఖ్య తగ్గించడానికి అవసరమైన చోట్ల కుక్కల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, మానవత్వంతో వాటిని కాపాడేలా చర్యలు తీసుకోవాలి.

పరిష్కార మార్గాలు:–

1. ప్రభుత్వం తక్షణమే కుక్కల జనాభాను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి.
2. పశువైద్య సిబ్బందిని నియమించి వీధి కుక్కలకు టీకాలు



వేయించాలి.

3. పిల్లల భద్రత కోసం కాలనీల్లో మున్సిపల్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలి.
4. వీధి కుక్కలకు ఆహారం అందించి వాటిని మరింత హింసాత్మకంగా మారకుండా కాపాడే విధానం చేపట్టాలి.

**ప్రజల విజ్ఞప్తి**

టియస్ ఐఐసి కాలనీలో నివసించే ప్రజలు ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వీధి కుక్కల నియంత్రణ చర్యలు త్వరగా తీసుకుంటే పిల్లలు, పెద్దలు భయంలేకుండా జీవించగలుగుతారు.

ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



(ప్రజాక్షేత్రం) దినపత్రిక కరీంనగర్ జిల్లా, ప్రతినిధి: సాయిని మల్లేశం ,

కరీంనగర్: విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

# నేడు తెలంగాణలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం




(ప్రజాక్షేత్రం) హైదరాబాద్

తెలంగాణలోని రాజకీయ పార్టీలతో ఈసీ బుధవారం ఉ.11.30 గంటలకు సమావేశం కానుంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో 'నోటా''నోటా'తప్పనిసరి, ఓటర్ల తుది జాబితా ఖరారుపై చర్చించనుంది.ఇప్పటికే పలు రాష్ట్రాలు పాటిస్తున్నట్లు.. పంచాయతీ ఎన్నికల్లో నోటాను కూడా ఒక అభ్యర్థిగా పెట్టాలని ఎన్నికల కమిషన్ అనుకుంటోంది. నోటాను 'కల్పిత'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గాఅభ్యర్థి'గా పరిగణించడం కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తీసుకోనుంది.

# శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



(ప్రజాక్షేత్రం) తిరుపతి

తిరుమలలో భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనం కోసం వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో 30 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. ఇక టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. నిన్న 67,192 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 20,825 మంది తలనీలాలు సమర్పించారు. నిన్న హుండీ ఆదాయం రూ.4.15 కోట్లు వచ్చిందని టీటీడీ తెలిపింది.

# విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు.



(ప్రజాక్షేత్రం)మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి.

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్న ఏడుగురుపై కేసు నమోదు చేసి రిమాండు కు తరలించామని పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక కారు, 90 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎవరైనా విలేకరులమని బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు.

# వెంకటరావుపేట లో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

(ప్రజాక్షేత్రం) జగిత్యాల న్యూస్!!

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వెంకట్రావు పెట్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు గారు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగ శ్రావణి గారు, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ గారు, మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ ,పన్నల శ్రీనివాస్, రశెట్టి శ్రీహరి పెసరు రమేష్, మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






గురువారం 13 ఫిబ్రవరి 2025

ప్రజా క్షేత్రం




# స్టార్ హీరోకు నాకు మధ్య గ్యాప్ వచ్చింది

## కారణం ఏంటో చెప్పిన శ్రీనివాస్ రెడ్డి



కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే నటుల్లో శ్రీనివాస్ రెడ్డి ఒకరు. కమెడియన్ గా ఎన్నో పాత్రల్లో మెప్పించారు ఈ టాలెంటడ్ నటుడు. తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు శ్రీనివాస్ రెడ్డి. కమెడియన్ గానే కాదు హీరోగానూ సినిమాలు చేసి మెప్పించారు. ఎన్నో సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న శ్రీనివాస్ రెడ్డి ఓ స్టార్ హీరో సినిమాలో మాత్రం ఎక్కువగా కనిపించడం లేదు. దాంతో ఆ స్టార్ హీరోకు శ్రీనివాస్ రెడ్డి మధ్య ఎదో అయ్యిందని గుసగుసలు వినిపించాయి. అయితే ఆ స్టార్ హీరో ఎవరు.? ఆయనకు శ్రీనివాస్ రెడ్డికి మధ్య ఏం జరిగిందో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తో ఎంతో క్లోజ్ గా ఉండేవారు. కానీ ఆతర్వాత ఈ ఇద్దరి మధ్య గ్యాప్ వచ్చింది. దాని గురించి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిజమే ఎన్టీఆర్ కు నాకు చిన్న గ్యాప్ వచ్చింది. మొదట్లో చాలా క్లోజ్ గా ఉండేవాళ్ళం. దాని తర్వాత ఆయనకు పెళ్లి అవ్వటం, నాకు పెళ్లి అవ్వటం, నేను వేరే సినిమాల్లో ఉండి ఇంపార్టెన్స్ లేకపోవడంతో నేను ఈ సినిమాలో చేయకూడదులే అనుకోవడం కావచ్చు. ఏదైనా చిన్న గ్యాప్ వచ్చిన మాట వాస్తవం. దానికి చుట్టుపక్క క్యారెక్టర్లు హెల్ప్ అవుతాయి. ఏదైనా మన గురించి ఒకటి చెవిలో పెడితే ఎన్టీఆర్ కూడా ఆలోచిస్తారు. కానీ ఫోర్స్ ఎక్కువ ఉంటే సరేలే అంటారు. ఆయనకు అది లేకపోయినా ఆ చుట్టుపక్కన ఉన్నోళ్ళు నన్ను కట్ చేసి ఉండొచ్చు. మంచి రిలేషన్ ఉండేది తారక్ తో నాకు. అప్పట్లో నేను ఆయన ఎలక్షన్ లో ప్రచారానికి వెళ్ళినప్పుడు. వాళ్ళు చేసిన ప్లాన్ అద్భుతం. ఇన్ని ఇంత ప్రచారం ఇంత గ్యాప్ లో ఆయనకి ఎంటర్ టైన్మెంట్ ఫ్రెండ్స్. ఫస్ట్ సెక్టార్ లో రాజీవ్ ఎంటర్ అవుతాడు. దాని తర్వాత సమీర్ ఎంటర్ అవుతాడు. దాని తర్వాత రాఘవ్ ఎంటర్ అవుతాడు. రఘు ఎంటర్ అవుతాడు. అందరూ ఫ్రెండ్స్ అందరూ బాగా క్లోజ్. నేను ఖమ్మం ఎంటర్ అయినప్పుడు నేను వస్తాలే అన్నాను చెప్పి ఖమ్మం ఎంటర్ అయిన దగ్గరనుంచి ఎన్టీఆర్ తో నేను ఉన్నాను. ఖమ్మంలో అద్భుతమైన సెలబ్రేషన్ జరిగింది. భారీ ఎత్తున జనం వచ్చారు. మొత్తం ఆ ప్రచారంలో ఖమ్మం టాప్. అది అయిపోయిన తర్వాత అందరం కార్లలో బయలుదేరాం. తారక్ కారులో ఎక్కాలి నేను. ఎక్కు అన్నాడు. నేను ఒక బ్యాగు తెచ్చుకున్నాను. ఆ బ్యాగు వెనక కారులో ఉంది తెచ్చుకుంటా అని అది తెచ్చుకునే లోపు ఇంకొకళ్ళు ఎవరో ఎక్కారు. ఆ బండి బయలుదేరిపోయింది. ముందు వెళ్ళిపోయింది అది. సర్లే అని నేను వెనక కారోలో ఎక్కా.. కొంచెం దూరం వెళ్ళిన తర్వాత ఓ బండి కింద పడి ఉంది. దిగి వెళ్తూ ఉంటే ఒక పిచ్చి అతను ఉన్నాడు. బాగా డస్టీగా.. ఒక పిచ్చి అతను. ఆయనతో ఎవరో మాట్లాడుతున్నారు. మేము అటు వెళ్లి ఆ బండి లాగి చూస్తే దాంట్లో తారక్ లేడు. ఎక్కడున్నాడబ్బా అని చూస్తే.. ఆ బాగా డస్టీగా పైనుంచి కింద దాకా అసలు గుర్తుపట్టే విధంగా తారక్ ఉన్నాడు. చూస్తే అదేంటన్నా ఎలా ఉన్నావంటే.. తలనుంచి బ్లడ్ వస్తుంది. నేను నా బ్యాగ్ లో ఉన్నటువంటి వాటిని తలకు చుట్టేసాను.ఆతర్వాత కిమ్స్ కి తీసుకొచ్చేశారు. ఆ ప్రాసెస్ లో ఒక అతను సడన్ గా కావాలని అన్నాడో లేకపోతే సెటైర్ గానో ఒక మాట అన్నాడు. నువ్వు అడుగుపెట్టావు యాక్సిడెంట్ అయింది అన్నాడు. నాకు కిందనుంచి మొత్తం షేక్ వచ్చింది బాడీ ఒకేసారి. ఏంది ఇంత మాట అనేశాడు అని నేను తిరిగి రీటర్న్ ఇచ్చాను.

# సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ కొత్త సిరీస్

ఈ మధ్య సీక్వెల్స్ అనేవి సర్వసాధారణమైపోయాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు హిట్టయ్యాయంటే చాలు దానికి కొనసాగింపుగా రెండో భాగం, మూడో భాగం తీస్తూనే ఉన్నారు. తాజాగా తమిళ క్రైమ్ థ్రిల్లర్ 'సుడల్: ది వోర్టెక్స్' వెబ్ సిరీస్‌కు సీక్వెల్ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఐశ్వర్య రాజేశ్ కదీర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ థ్రిల్లర్ సిరీస్ ఫిబ్రవరి 28 నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి రానుంది. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో అధికారికంగా వెల్లడించింది. ఇది చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. తమిళంలో వచ్చిన బెస్ట్ సిరీస్‌లో సుడల్ ఒకటి అని.. ఇన్నాళ్లకు రెండో పార్ట్ రిలీజ్ చేస్తుండటం సంతోషంగా ఉందని కామెంట్లు చేస్తున్నారు. సుడల్ మొదటి భాగం 2022లో అమెజాన్ ప్రైమ్‌లో రిలీజైంది. పార్తీబన్, కదీర్, ఐశ్వర్య రాజేశ్, శ్రేయారెడ్డి ముఖ్యపాత్రలు పోషించారు. పుష్కర్–గాయత్రి జంట కథ అందించగా బ్రహ్మ అనుచరణ్ దర్శకత్వం వహించారు. రెండో భాగానికి కూడా వీళ్లే పని చేస్తున్నారు.

**సుడల్ కథేంటి?**

తమిళనాడులోని సాంబలూరు అనే చిన్న గ్రామంలో ప్రజలు సిమెంట్ ఫ్యాక్టరీపై ఆధారపడి జీవనం సాగిస్తారు. ఆ ఫ్యాక్టరీ ప్రారంభించిన సమయంలో ఓ అమ్మాయి కనిపించకుండా పోతుంది. దాదాపు పాతికేళ్ల తర్వాత ఫ్యాక్టరీ తగలబడుతుంది. అప్పుడు ఫ్యాక్టరీ యూనియన్ లీడర్ షణ్ముఖం (పార్తిబన్) కూతురు నీల కనిపించకుండా పోతుంది. మరి ఆ అమ్మాయిలు ఏమయ్యారు? నీల సోదరి నందిని (ఐశ్వర్య రాజేశ్) సొంతూరిని వదిలేసి కోయంబత్తూరులో ఎందుకుంటోంది? ఈ మిస్సింగ్‌ల వెనక నీల హస్తం ఉందా? అనే ఆసక్తికర అంశాలతో సిరీస్ ఉత్కంఠగా సాగుతుంది. ఈ సిరీస్ మొత్తం ఎనిమిది ఎపిసోడ్‌లతో ఉంటుంది



# 'స్వాగ్' చూపించాడు.. 'సింగిల్' అవతారమెత్తాడు

విలక్షణ చిత్రాలతో యువ ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుడు.. శ్రీ విష్ణు. ముందు క్యారెక్టర్ రోల్స్ చేసినా.. తర్వాత హీరో పాత్రలకు మారి, హిట్లు కొట్టడంతో తన స్థాయి పెరిగింది. శ్రీ విష్ణు సినిమా అంటే ఏదో ఒక వైవిధ్యం ఉంటుందనే భరోసా ప్రేక్షకుల్లో ఉంది. గత ఏడాది అతను 'స్వాగ్' మూవీతో ప్రేక్షకులను పలకరించాడు. విడుదలకు ముందు ఈ సినిమా మంచి హైపే తెచ్చుకుంది. కానీ ఆ అంచనాలకు తగ్గట్లు సినిమా లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఐతే బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్న ఆ చిత్రం.. ఓటీటీలో మాత్రం మంచి ఆదరణ దక్కించుకుంది. కొన్ని రోజుల పాటు ఆ సినిమా సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. థియేటర్లలో సరిగా ఆడకపోయినా.. ఈ స్పందన శ్రీ విష్ణుకు ఆనందాన్ని ఇచ్చే ఉంటుంది. ఈ ఉత్సాహంలో అతను తన కొత్త సినిమాల పనిలో పడిపోయాడు. తన నెక్స్ట్ రిలీజ్‌కు సంబంధించి ఈ రోజు అప్‌డేట్ కూడా వచ్చింది.శ్రీ విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం పేరు ఈ రోజు ప్రకటించారు. 'సింగిల్' అనే ట్రెండ్ టైటిల్ పెట్టారీ చిత్రానికి. సోషల్ మీడియా కాలంలో పెళ్లి కాని వారిని సింగిల్ అని సంబోధిస్తూ కామెంట్లు చేయడం కామన్. ఈ మాట బాగా పాపులర్ అయింది. కాబట్టి ఇది యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే టైటిల్ అనే చెప్పాలి. ఈ సినిమా ఫస్ట్ లుక్ కూడా ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తోంది. శ్రీ విష్ణు నుంచి యూత్ ఆశించే అల్లరి ఈ సినిమాలో ఉంటుందనే అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ ప్రొడ్యూస్ చేస్తుండడం విశేషం.



# బ్యాడ్ లక్ అంటే ఈ అమ్మడిదే!

## యంగ్ హీరో సినిమా కోసం 1000కోట్ల సినిమాను మిస్ చేసుకుంది

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. దూసుకుపోతున్నారు. కొంతమంది స్టార్ హీరోల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.అలాగే మరికొంతమంది. డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. తాజాగా ఓ హీరోయిన్ యంగ్ హీరో సినిమా కోసం ఏకంగా రూ. 1000 కోట్ల భారీ సినిమా ఆఫర్ మిస్ చేసుకుంది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.? అవకాశం తలుపు తట్టడమే గొప్ప విషయం. కానీ ఈ అమ్మడి భారీ బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకోవడంతో అభిమానులు తెగ ఫీల్ అవుతున్నారు. ఇంతకూ ఆ అమ్మడు ఎవరు.? ఆమె మిస్ చేసుకున్న భారీ బడ్జెట్ మూవీ ఏది.? ఒక్కసారి చూద్దాం.! యంగ్ హీరో సినిమా కోసం భారీ బ్లాక్ బస్టర్ మూవీ మిస్ చేసుకున్న హీరోయిన్ ఎవరో కాదు. లైగర్ బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో ఈ భామ క్రేజీ హీరోయిన్ గా పేరుతెచ్చుకుంది. తన అందాలతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ వయ్యారి. ఇక తెలుగులో అనన్య విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. దాంతో తిరిగి బాలీవుడ్ కు చెక్కేసింది. ఇటీవలే ఆమె తండ్రి లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అనన్య నటించిన సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోతున్నాయి. ఆమె చేసిన సినిమాలన్ని వరుసగా ఫ్లాప్ అవుతున్నాయి. దాంతో ఓ భారీ సక్సెస్ కోసం ఎదురుచూస్తుంది. ఈ నేపథ్యంలో ఆయనకు డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో దిట్ట. ఆయనతో సినిమా చేయడానికి స్టార్ నటీనటులు ఎదురుచూస్తారు. ఇంతియాజ్ అలీ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట. ఇప్పుడు ఇదే వార్త బాలీవుడ్ లో జోరుగా షికారు చేస్తుంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330